


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

సోమవారం 18 ఆగస్టు 2025 పేజీలు 8


# గెలుపు ఖాయం.. మెజార్టియే ముఖ్యం

**మంత్రి వివేక్ వెంకటస్వామి ▶▶ సీఎస్.రెడ్డి , భవాని శంకర్ గ్రూపుల మధ్య తోపులాట**

**▶▶ గొడవలు పెట్టుకుంటే క్రమశిక్షణ చర్యలు : అనిల్ యాదవ్**



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి రానున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పక విజయం సాధిస్తుంది, ఎంత మెజార్టి తీసుకరాగలమన్నదే మన ముందు ఉన్న చాలెంజ్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి బూత్ స్థాయి ఇన్‌చార్జులు, కమిటీ సభ్యులను ఉత్సాహపరిచారు. కాంగ్రెస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థి బండపల్లి భవాని శంకర్ ఆద్వర్యంలో ఆదివారం నిర్వహించిన రహ్మత్‌నగర్ నగర్ డివిజన్ బూత్ కమిటీ సమావేశంలో వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ గల 10 యేండ్ల బీఆర్ఎస్ పాలనలో తీవ్రంగా నలిగిపోయిన ప్రజలకు మనము అండగా ఉంటు బూత్ స్థాయిలో వారి సమస్యలను తెలుసుకొని ఆఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే మనందరి ముందు ఉన్న కర్తవ్యం అని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను నెరవేర్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేస్తు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న ప్రజా సమస్యలు అలాగే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి 20 కోట్ల నిధులతో త్వరలో పనులు ప్రారంభం చేయడానికి కార్యచరణ రూపొందించడం జరిగింది. 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఫ్రీ బస్, ఇందిరమ్మ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలను తప్పక అమలు చేస్తాం ఈ విషయం ప్రజలకు వివరించి ఓటర్లను ఎన్నికల బూత్ వరకు తీసుకరావడమే మీ డ్యూటి అని సభ్యలకు దిశనిర్ధేశం చేశారు. బూత్ అంటే డబ్బులు కాదు ఓట్లు అని బూత్‌లు తీసుకుంటున్న కోఆర్డినేటర్‌లకు చురకలు అంటించారు. ఆకస్మాత్తుగా అక్కడకు వచ్చిన కార్పొరేటర్ సీఎస్ రెడ్డి భవాని శంకర్ గ్రూపుల మధ్య గొడవ జరిగి ఒక్కరిపై ఒక్కరు దాడికి పాల్పడుతున్న ఘటనపై అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గొడవలతో ఏమీ సాధించలేము రాజకీయాలకు వచ్చినప్పుడు ఎంత ఓపిక ఉంటే అంత ప్రజా ఆదరణ పొందుతాం పార్టీకి నష్టం కలిగించే ఇలాంటి సంఘటనలను ఉపేక్షించేదు లేదు బహిరంగ దూషనలు చేయడం మానుకొని పార్టీలో చర్చించి సమస్యను పరిష్కరించుకోవడం కాంగ్రెస్ పార్టీ విధానం అలా కాకుండా అతిక్రమించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరిస్తు హైకమాండ్ టికెట్ ఎవ్వరికి ఇచ్చిన అందరం కలిసి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి అజారుద్దీన్, ఎస్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్ష్యులు వెంకటస్వామి, బూత్ స్థాయి నాయకులు, సభ్యులు, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాపార ప్రదేశాల్లో నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం తగదు

**ఎమ్మెల్యే ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: వ్యాపార ప్రదేశాల్లో వందల మంది రాకపోకలు సాగిస్తుంటారు అలాంటి ప్రాంతాల్లో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం సరికాదని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి లోని గడ్డి అన్నారం డివిజన్ పరిధిలో మధురపురి కాలనీ వర్తకులు కోరిక మేరకు అక్కడ మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్ చే కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో వ్యాపారం చేసుకునే వర్తకులు మాట్లాడుతూ,ఈ గల్లీ లో దాదాపు 45 రోజుల క్రితం నూతన రోడ్డు నిర్మాణ పనుల కోసం రోడ్డును త్రవ్వి నేటికి ఎక్కడ ఉన్న పనులు అక్కడే ఉండడం తో వ్యాపారాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. అలాగే రోడ్డు పనుల నేపథ్యంలో తవ్విన రోడ్డు స్థలంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక డ్రైనేజీ పొంగిపొర్లుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పరిష్కారం చూపాలని వ్యాపారులు ఎమ్మెల్యేను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి స్థానిక జీ.హెచ్.ఏం.సీ.,వాటర్ వర్క్స్ అధికారులచే ఫోన్లో మాట్లాడి వెంటనే ఆ సమస్యలు పరిష్కారం చేయాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు,మూడు రోజుల్లో డ్రైనేజీ వ్యవస్థ మెరిగుపరచి రోడ్డు వేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ ,రవిచారి, కె.సుధీర్ గౌడ్ ,వీక్కీ ,ప్రదీప్ , విజయ ,సాయినాథ్, సాయి కిరణ్ ,లక్ష్మణ్, కృష్ణ, వర్షిత్, భాస్కర్ స్థానిక వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లిలోని పటేల్‌బాడలో శిథిలావస్థ భవనాలను కూల్చివేసిన మెహిదీపట్నం సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరంలో కురిసిన భారీ వర్షాల కారణంగా శిథిలావస్థకు చేరిన భవనాలను కూల్చివేసేందుకు బల్దియా మెహిదీపట్నం సర్కిల్ -12 టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలకు శ్రీకారంచుట్టారు. నాంపల్లి యూసుఫేన్ దర్గా సమీపంలోని పటేల్ బాడాలో శిథిలావస్థకు గురిఅయిన భవనాలను గుర్తించి, వాటిని కూల్చివేశారు. శనివారం ఖైరతాబాద్ జోనల్ ప్లానింగ్ అధికారి సాంబయ్య పర్యవేక్షణలో మెహిదీపట్నం సర్కిల్ -12 టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి. స్వామి ఆధ్వర్యంలో, సెక్షన్ ఆఫీసర్లు ప్రకాష్, సునీతలు,సిబ్బందితోపాటు ప్రత్యేకంగా నాంపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ నారాయణరెడ్డి పోలీసు బలగాలతోకల్సి శిథిలావస్థ భవనాలను కూల్చివేశారు. పటేల్ బాడాలోగల ఇంటి నెం.11-6- 454,11-6- 455,11-6-456,11- 6-450కి సంబంధించి శిథిలావస్థకు చేరిన పురాతన కట్టడాలను వారు జె.సి.బి.తో కూల్చివేశారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ జోనల్ టౌన్ ప్లానింగ్ అధికారి సాంబయ్య మాట్లాడుతూ జోనల్ పరిధిలోని అన్ని సర్కిళ్ళ పరిధిలో శిథిలావస్థకు చేరిన భవనాల యాజమానాలు స్వచ్ఛంధంగా ముందుకువచ్చి, తమ భవనాల కూల్చివేతలకు ముందుకువచ్చి,తమ అధికార,సిబ్బందికి తగిన సహకారం అందించాలన్నారు.

# పిల్లలు, పెద్దల ఆహ్లాదం కోసం పార్కులు ఏర్పాటు

**పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : పిల్లలు, పెద్దల ఆహ్లాదం కోసం పార్కులు ఏర్పాటు చేశామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఆదివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ కాలనీలో రూ. 3 కోట్ల 61 లక్షల రూపాయల అంచనావ్యయంతో (మల్టీ జనరేషన్) పార్క్ ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం సీసీ రోడ్ల సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ %వీ - +వఅ% మల్టీ జనరేషన్ పార్క్ ను అన్ని హంగులతో,సకల సౌకర్యాలతో ,అన్ని రకాల సదుపాయాలతో ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రతి నిత్యం వ్యాయామం చేస్తూ ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు..మయూరి నగర్ కాలనీ పచ్చని చెట్లతో విరాజిల్లాలని, మయూరి నగర్ కు చాలా ప్రాధాన్యత ఉందని ఆ ప్రాధాన్యతలో భాగంగా మయూరి నగర్ లోని పార్క్ లో పచ్చని చెట్లు కనిపించాలని దానికి మయూరి నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృషి చేయాలని సూచించారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని కాలుష్యాన్ని రూపుమాపి ఆరోగ్యకర వాతావరణానికి చెట్లు ఎంతగానో దోహదపడతాయని, పార్క్ లో పూలు పండ్లు ఆరోగ్యానికి ఉపయోగపడే మొక్కలు నాటి వాటి పరిరక్షణకు సహకరించాలని కోరారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన , మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు,మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బివిఆర్ఐటిలో 10వ పట్టభద్రుల వేడుక




నిజాంపేట్ మెజర్ న్యూస్ : బి.వి.ఆర్.ఐ.టి హైదరాబాద్ ఇంజనీరింగ్ కళాశాల ఫర్ ఉమెన్ 10వ పట్టభద్రుల వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకలో మొత్తం 573 మంది విద్యార్థినులు పట్టాలు అందుకున్నారు. ఆదివారం ఉదయం 10 గంటలకు ఘనంగా పట్టభద్రుల శోభాయాత్రతో కార్యక్రమం ప్రారంభమైంది. ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎన్. సునీత పట్టభద్రుల దినోత్సవాన్ని అధికారికంగా ప్రారంభించి విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, కె.వి. విష్ణు రాజు, చైర్మన్, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, డా.బి. రవీంద్ర బాబు, వేదిక్లో రిక్రూట్మెంట్ అండ్ అక్రిడిటేషన్ డైరెక్టర్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ రతన్ టాటా మాటలను స్మరించారు. ఒక నిమిషం మీ జీవితాన్ని మార్చలేకపోవచ్చు, కానీ ఆ నిమిషాన్ని మీరు ఎలా వినియోగిస్తారో అది మాత్రం మీ జీవితాన్ని మార్చగలదు. విద్య అనేది కేవలం డిగ్రీ సాధనకే పరిమితం కాకుండా, ఆలోచనా విధానం, సమాజానికి సేవ చేయగల దృక్పథాన్ని కూడా పెంపొందించాలన్నారు. కె.వి. విష్ణు రాజు విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, పట్టా అనేది అంతిమ గమ్యం కాదు, ఇది కొత్త ప్రయాణానికి ఆరంభం. మీరు నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజం కోసం వినియోగించాలి. ఎక్కడ ఉన్నా ఏ పని చేసినా, మీలో ఉన్న విలువలు, నైతికతలు ఎప్పటికీ తగ్గకూడదు అని ఉత్సాహపరిచారు. ఆయన విద్యార్థినులను అభినందిస్తూ, వృత్తి జీవితం వ్యక్తిగత జీవితం రెండింటినీ సమతౌల్యంగా నిర్వహించడం ఎంతో ముఖ్యమని గుర్తుంచుకోండని సూచించారు. డా. బి. రవీంద్ర బాబు విద్యార్థినులను ఉద్దేశించి ఇప్పటి ప్రపంచం వేగంగా మారుతోంది. నేర్చుకోవడం ఎప్పుడూ ఆగకూడదు. పట్టా పొందిన తర్వాత కూడా నిరంతర విద్య కొనసాగాలి. భవిష్యత్తులో మీ కెరీర్ను ముందుకు నడిపేది మీ జ్ఞానపిపాస, క్రమశిక్షణ అని ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు. ఆయన ఉద్యోగ మార్కెట్లో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు కూడా అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో విభాగాల వారీగా పట్టాలు ప్రదానం చేయబడ్డాయి. ముఖ్యంగా సిఎస్ఈ (ఏఐఎంఎల్) సీఎస్ఈ, ఐటీ, ఈసిఈ, ఈఈ ఈ విభాగాల విద్యార్థినులు పట్టభద్రులయ్యారు. అదనంగా తరగతి ప్రథములు, ఉత్తమ ఉద్యోగ అవకాశాలు సాధించిన విద్యార్థినులు స్వర్ణపతకాలు అందుకున్నారు. ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో విద్యార్థినులు పట్టభద్రుల ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధన కోసం ప్రతి గౌడబిడ్డ కృషి చేయాలి : కూన శ్రీశైలం గౌడ్

నిజాంపేట్ మెజర్ న్యూస్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధన కోసం ప్రతి గౌడబిడ్డ కృషి చేయాలని కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్, దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొని పాపన్న గౌడ్ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ తొలిరాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, దొరల అరాచకాలను, మొగులాయి దౌర్జన్యాలను ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడని కొనియాడారు. రాజకీయ, సామాజిక సమానత్వం, కుల, మతాల వివక్ష లేకుండా సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పోరాడిన యోధుడు పాపన్న గౌడ్ అని అన్నారు. తెలంగాణ బహుజన ఆత్మగౌరవనికి, ధీరత్వానికి ప్రతీక పాపన్న గౌడ్ మహారాజ్



అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ముద్దాపురం మాధన్ గౌడ్, దేవేందర్ నగర్ నూతన గౌడ సంఘం అధ్యక్షులు పటేల్ గారి గోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులు వెండి రవి, ప్రధాన కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ గౌడ్, కోశాధికారి రవి కుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శి సత్య ప్రకాశ్ గౌడ్, కార్యనిర్వాహణ అధికారి మైసగోని బాలరాజ్ గౌడ్, ఆల్వాల్ ఉపేందర్ గౌడ్, సభ్యులు రమేష్ బాబు గౌడ్, శివరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## రోస్టర్ విధానంతో మాలల అవకాశాలకు గండి కొడితే సహించం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వర్గీకరణలోని రోస్టర్ పాయింట్ల విధానం తో విద్య, ఉద్యోగ, ప్రమోషన్లలో మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలంగాణ మాలల సమితి రాష్ట్ర అధ్యక్షుడు బరిగల వెంకటస్వామి పేర్కొన్నారు. ఈ మేరకు హిమాయత్ నగర్ లోని తెలంగాణ మాలల సమితి రాష్ట్ర కార్యాలయంలో గ్రేటర్ అధ్యక్షుడు నీరేటి మల్లేష్, ఇతర మాల నేతలతో కలిసి బరిగల వెంకటస్వామి మాట్లాడారు. సుప్రీం కోర్ట్ గైడ్లెన్స్ పాటించకుండా రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఏప్రిల్ 14న ఎస్సీల రిజర్వేషన్ వర్గీకరణ చట్టాన్ని అమలు చేసిందని అన్నారు. ఈ వర్గీకరణలో మాలలు, మాల అనుబంధ 26 కులాలను గ్రూప్ త్రీ లో చేర్చారని అన్నారు. దీంతో రోస్టర్ పాయింట్ ల ప్రకారం విద్యా, ఉద్యోగ, ప్రమోషన్లలో తమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందారు. కనుక ముఖ్యమంత్రి వర్గీకరణలోని రోస్టర్ పాయింట్ ల విధానాన్ని తక్షణమే సవరణ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. లేకుంటే మాల సంఘాల నేతలు, మేధావులను పిలిచి ఈ విధానంపై చర్చించాలని కోరారు. లేకుంటే మాల సంఘాలు తమ ఉద్యమాలను తీవ్రతరం చేస్తాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్ల శీను, ప్రధాన కార్యదర్శి రావుల చందర్, ఉపాధ్యక్షుడు మన్యం వీరస్వామి, కార్యదర్శి గజ్జల ఆనంద్, అనిల్ కుమార్, హిమాయత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు శ్యామ్, ఖైరతాబాద్ డివిజన్ అధ్యక్షుడు రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జాగృతి టీం నిర్వహిస్తున్న 36 గంటల దీక్షకు బయలుదేరిన పాపి రెడ్డి నగర్ రెడ్డి సంఘం సభ్యులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఈడబ్ల్యూఎస్ కమిషన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టె%శీ%గారి మాధవరెడ్డి ఆధ్వర్యంలో డిల్లీలోనీ జంతర్ మంతర్ వద్ద తలపెట్టిన 36 గంటల ధర్నా కార్యక్రమానికి పాపిరెడ్డి నగర్ రెడ్డి సంక్షేమ సంఘం నుండి పెద్ద సంఖ్యలో డిల్లీకి పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా రెడ్డి జాగృతి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సామాజిక వర్గంలో ఉన్న వారిలో 90% పెదవారే ఉన్నారని, వారి కోసం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఈ డబ్ల్యూ ఎస్ కమిషన్ జాతీయ స్థాయిలో ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో చర్ల రామకృష్ణా రెడ్డి, ఏసిరెడ్డి భూపాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, గంగుల రాజి రెడ్డి, కార్ల తిరుపతి రెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, డాకురి అక్కిరెడ్డి, ఏసిరెడ్డి శేఖర్ రెడ్డి, బేతెల్లి ఎల్లా రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, రామిరెడ్డి, కమలాకర్ రెడ్డి, యాకుబ్ రెడ్డి తదితరులు తరలి వెళ్లారు.


పీస్కోల్కర్ కాలనీ, బ్రాహ్మణ బస్తీ, చిలకలగూడాలో అక్రమ నిర్మాణాలు..

## చర్యలు తీసుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫల మండి డివిజన్ పరిధిలో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనం ఇస్తున్నాయి. సీతాఫలమండి పీసోల్కర్ రైల్వే ట్రాక్ పక్కనే కాలనీలో నియమ నిబంధనలను అతిక్రమించి ఇష్టానుసారంగా నిర్మాణాలు స్థానికులు ఫిర్యాదులు చేసినా కన్నెత్తి చూడని సంబంధిత అధికారులు. వారా సిగూడా, బ్రాహ్మణ బస్తీలో పాత నిర్మాణం పైనే ఎటువంటి అనుమతులు లేకుండా రెండు అంతస్తుల నిర్మాణం కొనసాగిస్తున్నారు. అధికారులు మాత్రం ఫిర్యాదులను పట్టించుకోకుండా చూసీచూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. చిలకలగూడా నాగులూరి నరసింహ జీహెచ్ఎంసి పార్క్ పక్కనే స్టిల్ట్ + రెండుకు అనుమతులు తీసుకొని ఏకంగా 5 అంతస్తులు నిర్మించారని ఎన్ని ఫిర్యాదులు వచ్చినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసేకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, ఈ నిర్మాణాలపై పేపర్లలో వార్తలు వచ్చినా పట్టించుకోని అధికారులు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదుదారులు టౌన్ ప్లానింగ్ అధికారులను అడిగితే అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, అక్రమ నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని వీటిపై టౌన్ ప్లానింగ్ సంబంధిత అధికారులపై వచ్చే ప్రజావాణిలో ఫిర్యాదు చేయనున్నామని స్థానిక సంబంధిత ఫిర్యాదు దారులు చెపుతున్నారు.





# ఘనంగా జరిగిన తమ్మడపల్లి బోనాల పండగ





- హాజరైన పిఆర్టియూ తెలంగాణ రాష్ట్ర నాయకులు..
- గాదె వెంకట్ రెడ్డికి శాలువాతో సన్మానం..

**మర్రిగూడ, ఆగస్టు 17 :**
నల్లగొండ జిల్లాలోని మర్రిగూడ మండలం, తమ్మడపల్లి గ్రామంలో జరిగిన బోనాల పండుగ సందర్భంగా, పిఆర్టియూ తెలంగాణ రాష్ట్ర నాయకులు చల్లం బాలకృష్ణ ఆహ్వానం మేరకు, పిఆర్టియూ పత్రిక సబ్ ఎడిటర్ గాదె వెంకట్ తో పాటు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సింగిరెడ్డి రామకృష్ణ రెడ్డి, నామిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సుంకిరెడ్డి జాన్ రెడ్డిలు బోనాల పండుగకు హాజరయ్యారు. బాలకృష్ణ ఆహ్వానాన్ని మన్నించి హాజరైన, గాదె వెంకట్ రెడ్డిని శాలువాతో సన్మానించి ఆహ్వానించారు. అనంతరం మహిమ గల ముత్యాలమ్మ దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు చేసి, ప్రజలు బాగుండాలని కోరుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి నాయకత్వంలో, పిఆర్టియూ యూనియన్ సమన్వయంతో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలని అమ్మవారిని కోరుకున్నారు. సాంప్రదా యాలు, భక్తి భావాలను ప్రజల్లో నాటుకుపోయే పండుగ బోనాల పండుగని, కుటుంబ సభ్యులు, దూరపు బంధువులు, స్నేహితులు, శ్రేయోభి లాషులు ఒక్క చోట కలిసి జరుపుకునే, విశేషమైన పండుగ బోనాల పండుగని అన్నారు.

ఊరిని ఒక్కటి చేసే ఈ బోనాల పండుగ, తెలంగాణలో జోరుగా సాగుతాయని, ఆ అమ్మవారి దయవల్లే ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలుపడి, అన్నదాతకు అమ్మవారే అండగా ఉండాలని, కొత్త రోగాలు, అనారోగ్యాల భారీ నుండి ప్రజలను అమ్మ కాపాడాలని ఈ సందర్భంగా హాజరైన నాయకులు అమ్మవారి ముందు, ప్రజల బాగుకోసం వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మహ్మద్ రాజాక్, శ్రీశైలం, బొట్టు తదితరులు ఉన్నారు.

## ఊరూరా వాడవాడలా బహుజన బతకమ్మ!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లి లోని (కమ్యూనిటీ హాల్) యందు బహుజన బతుకమ్మ సమాలోచనల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి అరుణోదయ విమలక్క, ప్రొఫెసర్ లక్ష్మీ, కట్టా భగవంత రెడ్డిలు అధ్యక్ష వర్గంగా వ్యవహరించడం జరిగిందిఈ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ.... పకృతి విధ్వంసం అంటే ప్రజలపై యుద్ధమేనంటూ – శాంతి స్వావలంబణను చాటుతూ బహుజన బతుకమ్మను ఘనంగా నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా పలువురు వక్తులు పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు రచయిత :ఎనిశెట్టి శంకర్ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు:ఏపూరి మల్సూర్, పోతుల రమేష్, రాకేష్, సురేష్, రైతు–కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి వెల్తురు సదానందం, వై.మల్లేశం, దిలీప్ (స్త్రీ విముక్తి ) నాయకురాలు : లావణ్య, మరియు, జగన్ రెడ్డి, సంతోష్, సాయిరాం, మన్నారపు నాగరాజు, పాలడుగు శ్రీను, మోహన్, జనార్ధన్, రాజు, బుల్లెట్ వెంకన్న, పాల్, రాజేశ్వరి, కల్వకుర్తి రాములు, పోచమల్లు, లలిత, భద్ర, యుగంధర్, నూతన్, పద్మ, శ్రీను, పురుషోత్తం, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.




గెలుపు! : నగరానికి చెందిన డా. నర్మద – గణేష్ కుమార్ లు గొప్ప విజయం సాధించారు.ఆల్ ఇండియా గోల్డెన్ మాస్టర్స్ బాడ్మింటెన్ టోర్న మెంట్ బెంగుళూరు లో జరిగాయి. మిక్సడ్ డబుల్స్ లో సెమీ ఫైనల్స్ లో వీరు గెలుపొందారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్



సన్మానం :శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గం లోని గాంధీనగర్ డివిజన్,జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్,చిక్కడపల్లి, దోమల్ గుడాతో పాటు కోటి,గౌళిగూడ లలో నిర్వహించిన వేడుకలకు ముఖ్య అతిథిగా బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జన్మాష్టమి వేడుకలు నిర్వాహకులు ఎ.వినయ్ కుమార్ ని స్వాగతించి,సన్మానించారు.ఈ వేడుకల్లో బీజేపీ నేతలు ఆనంద్ రావు,నీరజ్,శ్రీనివాస్ యాదవ్,లక్ష్మణ్ యాదవ్ మరియు యాదవ సంఘాల నాయకులు పాల్గొన్నారు.:ముషీరాబాద్ మేజర్ న్యూస్

## 6పుస్తకాల ఆవిష్కరణ!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రచయిత రాజకీయ విశ్లేషకుడు తెలకపల్లి రవి రచించిన సంపాదకత్వం వహించిన 6 పుస్తకాల ఆవిష్కరణ సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది.పుస్తకాలు ఇవే– ఆశయ పథం నవల అభద్ర కథలు సజీవం కవిత్వం ప్రజాగానం సామాజిక ఉద్యమ గీతాలు మీరే ప్రేరణ మీరే సాధన వ్యక్తిత్వ వికాసం నేనెప్పుడు కమ్యూనిజానికే సొంతం ఆరుద్ర....!! పుస్తకావిష్కరణ కార్యక్రమం లో కే.ఆనందాచారి నిఖిలేశ్వర్ నమోజు బాలాచారి రాంపల్లి రమేష్ యాకూబ్ రెంటాల జయదేవ్ పసునూరి రవీందర్ కుమారస్వామి –అతిధులుగా హాజం య్యారు. డా. సలీమా మోహన క్రిష్ణ శరత్ కార్యక్రమాన్ని సమన్వయము చేశారు.

# 23వ రాష్ట్రస్థాయి ఫోటో పోటీల ఫలితాల విడుదల



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆగస్టు 19, 2025న “186వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం” సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నిర్వహించిన 23వ రాష్ట్ర స్థాయి ఫోటో పోటీల ఫలితాలను వెల్లడించింది. ఈ ఫోటో ఎగ్జిబిషన్ ను హైదరాబాద్లోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఈనెల ( ఆగస్టు) 19 న మధ్యాహ్నం 3 గంటలకు రాష్ట్ర శాఖ రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రారంభిస్తారు.న్యూస్ ఫోటోగ్రఫీ విభాగంలో నిర్వహించిన ఫోటో కాంటెస్ట్ కు వచ్చిన దాదాపు 250కి పైగా ఫోటోల్లోంచి ఉత్తమ చిత్రాలను తెలంగాణ ఫోటో అకాడమీ కోశాధికారి సీనియర్ ఫోటోగ్రాఫర్ విశ్వేందర్ రెడ్డి, సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ సత్తి రెడ్డి, ఏపీ ఫోటో అకాడమీ చైర్మన్ సుధాకర్ రెడ్డి ఎంపిక చేశారు.
ఎంపిక చేసిన ఉత్తమ 1వ, 2వ, 3వ మరియు పది కన్సోలేషన్ అవార్డు గ్రహీతల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి :
1వ బహుమతి, ఇంగు శ్రీనివాస్, ఈనాడు, నిజామాబాద్.
2వ బహుమతి, ఎ. కృష్ణ, హన్స్ ఇండియా, హైదరాబాద్.
3వ బహుమతి, జి. బాలస్వామి, సాక్షి, హైదరాబాద్.
కన్సోలేషన్ బహుమతులు:
01. ఎన్. రాజేష్ రెడ్డి, సాక్షి, హైదరాబాద్. 02. జి. శ్రీనివాస్, నమస్తే తెలంగాణ, హైదరాబాద్.03. ఎ.జాన్, సాక్షి, హైదరాబాద్.
04. ఆర్.రాజు, సాక్షి, ఖమ్మం.05. పి. వరప్రసాద్, సాక్షి, వరంగల్.
06. ఎం.శ్రీనివాస్, ది హన్స్ ఇండియా, నల్గొండ.07. జి. వేణుగోపాల్, సాక్షి, జనగామ .08. ఎం. అనిల్ కుమార్, ఆంధ్రజ్యోతి , హైదరాబాద్.09. వి.రజినీకాత్ గౌడ్, నమస్తే తెలంగాణ,హైదరాబాద్.10. ఎ.జ్వాలా కోటేశ్వర్ రావు, ఆంధ్రజ్యోతి, హైదరాబాద్

## జనప్రియ హోమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పవన్‌కుమార్ ఏకగ్రీవ ఎన్నికల

▸▸ శుభాకాంక్షలు తెలిపిన కాలనీ వాసులు ▸▸ కాలనీ అభివృద్ధి సంక్షేమం కోసం పని చేస్తానన్న పవన్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని జన ప్రియ హోమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా పవన్‌కుమర్ గుప్తా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. కాలనీలో జరిగిన సర్వ సభ్య సమావేశంలో కాలనీ వాసులు అసోసియేషన్ నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా ఎస్. పవన్‌కుమార్ గుప్తా, ఉపాధ్యక్షులుగా కె. విఠల్‌రావు, వి. దుర్గా ప్రసాద్ రావు, జనరల్ సెక్రటరీగా సురేంద్ర, ఫైనాన్స్ సెక్రటరీగా ఎన్. వినయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీగా వెంకటనవీన్ దాసరి, జాయింట్ సెక్రటరీగా సిహెచ్. వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్.ఎస్.ఆర్.ఎన్. వి. యం శాస్త్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా యం. వనజారెడ్డి, అడ్వైజర్‌గా ఎన్. బ్రహ్మాచారి, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా సి. దుర్గా ప్రసాద్, డి. సాంబశివరావు, రాములు, వెంకటేష్ కులకర్ణి, వినోద్ దేశ్ పాండే, వి. సంపత్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన అధ్యక్షుడు పవన్‌కుమార్ గుప్తా మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను అసోసియేషన్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న కాలనీ వాసులకు నిరంతరంగా అందుబాటులో ఉంటు కాలనీ అభివృద్ధి, సంక్షేమం కోసం ముందుకు సాగుతానన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి ఎప్పటికపుడు వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన నియామకానికి కృషి చేసిన అసోసియేషన్ సభ్యులు,కాలనీ వాసులకు ఈ సందర్భంగా పవన్‌కుమార్ గుప్తా కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యార్థులలో లక్ష్య సాధన ముఖ్యం

▸▸ చిన్నతనం నుంచే అన్ని విషయాల పట్ల అవగాహన కల్పించాలి

▸▸ పింక్ అండ్ బ్లూ స్కూల్ వేడుకలలో వాస్తు నిపుణులు, ఎఫ్‌సిఐ విశ్రాంత ఇంజనీర్ కృష్ణాదిశేషు పెంటపాటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిద్యార్థులలో లక్ష్య సాధన ముఖ్యమని, ఆ దిశగా చిన్నతనం నుంచే లక్ష్య సాధన పట్ల అవగాహన కల్పించే విధంగా ఉపాధ్యాయులు తగిన సలహాలు, సూచనలు అందజేయాలని ప్రముఖ వాస్తు నిపుణులు, ఎఫ్.సి.ఐ విశ్రాంత ఇంజనీర్ కృష్ణాదిశేషు పెంటపాటి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా వనస్థలిపురం ఆర్.టి.సి కాలనీలోని పింక్ అండ్ బ్లూ స్కూల్ లో జరిగిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధ్యార్ధులు చిన్న తనం నుంచే అన్ని రంగాలలో రాణించే విధంగా తగిన శిక్షణ అందించాలని వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలతో పాటు దేశ భక్తి పెంపొందించునే విధంగా వారిని తీర్చి దిద్దాలని గురువులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనూషారెడ్డి, పాఠశాల ఆధ్యాపక బృందం, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లా ట్రోబ్ యూనివర్సిటీ, ఐఎఫ్‌ఎఫ్‌ఎమ్ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆమీర్ ఖాన్‌తో కలసి సాంస్కృతిక, పరిశోధనా భాగస్వామ్యం



హైదరాబాద్ , మేజర్ న్యూస్: లా ట్రోబ్ యూనివర్సిటీ, ఇండియన్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ మెల్బోర్న్ మధ్య దీర్ఘకాలిక భాగస్వామ్యంలో భాగంగా, భారత సినిమా పురోహితుడు మానవతావాది ఆమీర్ ఖాన్, లా ట్రోబ్ ఛాన్సలర్ జాన్ బ్రంబీ తో కలిసి భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. లా ట్రోబ్, భాగస్వామ్యం గత 16 సంవత్సరాలుగా కొనసాగుతోంది. భాగస్వామ్యాలు ఆవిష్కరణలు: ఆమీర్ ఖాన్‌తో కలిసి భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకోవడం అనే ఈ కార్యక్రమం ద్వారా పరిశ్రమ నేతలు, పరిశోధకులు సాంస్కృతిక ప్రముఖులు మెల్బోర్న్‌లో సమావేశమై, భాగస్వామ్యాలు ఎలా సుస్థిర అభివృద్ధికి దోహదపడతాయో చర్చించారు. ఈ కార్యక్రమంలో లా ట్రోబ్ యూనివర్శిటీ ఖాన్ పానీ ఫౌండేషన్ యొక్క సామాజిక శక్తిమంతీకరణ, సుస్థిర వ్యవసాయం, నీటి సంరక్షణ ఆహార భద్రత లక్ష్యాలపై దృష్టి సారించబడింది. ఈ ప్రఖ్యాత కార్యక్రమంలో ఛాన్సలర్‌తో పాటు విక్టోరియన్ మంత్రి నాటలీ సులేమాన్ , సామ్యుక్త ప్రభుత్వ సహాయ మంత్రి జూలియన్ హిల్ ఫెడరల్ టిమ్ వాట్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లా ట్రోబ్ యూనివర్శిటీ చేసే పరిశోధనల్ని ప్రదర్శించారు. వాటిలో పాల నాణ్యత పెంచే అగ్రిగల్చర్ టెక్నాలజీలు, నీటి నాణ్యత పర్యవేక్షణకు అడ్వాన్స్‌డ్ సెన్సార్ రోబోటిక్స్, క్లీన్ రివర్ గంగా ఇనిషియేటివ్ వంటి కమ్యూనిటీ ఆధారిత ప్రణాళికలు ఉన్నాయి. భారత్ ఆస్ట్రేలియాల మధ్య వ్యవసాయ వ్యాపార సరఫరా గొలుసుల బలపరిచే ప్రయత్నాలూ ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు భారతదేశంలోని ఎండలు ఎక్కువగా వచ్చే ప్రాంతాల్లో పానీ ఫౌండేషన్ చేసే నీటి నిర్వహణ, సుస్థిర వ్యవసాయ అభ్యాసాలకు సమానంగా ఉంటాయి.




IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: HYDERABAD.
O.S. No. 2948 of 2025
Between:
Smt. Shweta Singh&another ...Plaintiffs
And
To all concerned & another ...Defendants
To,
All Concerned
NOTICE
Please take notice that the above named Plaintiffs have filed the above suit to Declare the Plaintiffs as Legal Heirs of Late Sri. Neeraj Kumar Singh Thakur, and the same is posted on 22-08-2025. That if any person/s has got any kind of objection in the above matter may appear before the Hon'ble Court on 22-08-2025 at 10.30 A.M. either personally or through an Advocate, failing the matter will be decided on the material available.
By the Order of the Court
Pawan Kumar Agarwal
Advocate
1105, 11th Floor,
ABIDS, HYDERABAD -01.
Phone: 8686114217
Counsel for the Petitioners

# గిరిజన సంస్కృతికి, సంప్రదాయాలకు తీజ్ పండుగ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : గిరిజన సంస్కృతికి, సంప్రదాయాలకు తీజ్ పండుగ ప్రతీక అని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మియాపూర్ డివిజన్ నడిగడ్డ తండాలో తీజ్ పండగ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ బంజారాలు భక్తి శ్రద్ధలతో తీజ్ పండుగ ను జరుపుకుంటారని అన్నారు. గిరిజన యువతులు, మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకునే పండుగ తీజ్ పండుగ అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ పండుగ ఉత్సవాల్లో పాల్గొన్నడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం సంప్రదాయ నృత్యాలతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కు స్వాగతం పలికారు.. వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు..

# పార్టీలకు అతీతంగా ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

▶▶ వెంగళరావునగర్‌లో పార్టీ వర్గాలను, అభిమానులను కలిసిన మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్







వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: పార్టీలకు అతీతంగా తాను ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ప్రజా సేవే తన పరమావధి అని మాజీ ఎంపీ ఎం.అంజన్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళరావునగర్ డివిజన్‌లో ఆయన ఆదివారం ఉదయం పార్టీ వర్గాలను, అభిమానులను క్యాజువల్‌గా కలిసారు. మధురానగర్‌లోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి నాగార్జున రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన అల్పాహార విందులో పాల్గొన్న సందర్భంగా ఆయన వీరిని కలిసారు. ఈ సందర్భంగా అంజన్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తాను సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో కృషి చేశానని గుర్తుచేశారు. అంతేగాక నియోజకవర్గంలోని ప్రజలందరికీ తాను సుపరి చితుడనేనని, ఎవరు ఏ సమస్యతో వచ్చినా పార్టీలకు అతీతంగా తాను వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు. కాగా, ఇటీవల జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే ఆకస్మిక మరణంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యంగా మారిందని తెలిపారు. అయితే ఈసారి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. ఇది రాబోయే రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ఈ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే నియోజకవర్గం అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించడానికి సీఎం సిద్ధంగా ఉన్నారని తెలిపారు. మరోవైపు రాష్ట్ర మంత్రులు సైతం ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటారన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిస్తే ఇక్కడ అభివృద్ధి ఊపందుకుంటుందని వివరించారు. అనంతరం పార్టీ అధికార ప్రతినిధి నిజాం మాట్లాడుతూ మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ గతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనసుల్లో ఆయన చె రగని ముద్ర వేశారని, తన ఎంపీ నిధుల నుండి ఎన్నో పనులు చేయించారని గుర్తుచేశారు. ఈసారి ఇక్కడ కాంగ్రెస్ గెలిస్తే రాబోయే కార్పొరే షన్ ఎన్నికల్లో దీని ప్రభావం ఎంతో ఉంటుందన్నారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవిరెడ్డి నాగార్జునరెడ్డి మాట్లడుతూ అంజన్ కుమార్ యాదవ్‌కు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలతో ఎంతో సత్సం బంధాలు న్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన వెంగళరావునగర్, మధురానగర్, జవహర్‌నగర్ తదితర కాలనీలు, బస్తీల నేతలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ సంక్షేమ సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున తరలివచ్చి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్‌ను కలిసారు. ఆయనతో తమకున్న సాన్నిహిత్యాన్ని ఈ సందర్భంగా వారు వ్యక్తం చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలతో సత్సంబంధాలున్న అంజన్ కుమార్ యాదవ్ ఈ ఉప ఎన్నికల్లో పోటీ చేస్తే తామంతా ఆయనకు మద్ధతుగా శక్తి వంచన లేకుండా కృషి చేసి గెలిపించుకుంటామని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గంలో పీజేఆర్ తర్వాత అంతటి పేరున్న నాయకుడు కేవలం అంజనన్న మాత్రమేనని, అన్నా అని పిలిస్తే నేనున్నా అని పలికే నాయకుడు గతంలో ఎంపీగా ఎంతో సేవలందించారని, మళ్లీ ఇక్కడి నుండి పోటీ చేసి గెలిస్తే నియోజకవర్గానికి ఎంతో మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు.

# శ్రీ కృష్ణ భగవానుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలి

## హుడా కాలనీ శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె. సంజయ్‌కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని హుడా కాలనీల మారం రాజేష్ యాదవ్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వేములయ్యగౌడ్, ఆత్మీయ అతిధిగా స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కె.సంజయ్‌కుమార్‌లు హాజరై కృష్ణ భ గవానునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సంజయ్‌కుమార్ మాట్లాడుతూ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం శ్రీకృష్ణ భగవానుడు భువిపై అవతరించిన పర్వదినం శ్రీ కృష్ణాష్టమి అని గుర్తు చేశారు. అందరి జీవితాల్లో అడ్డంకులు తొలగించి సుఖ సంతోషాలు నింపాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ శ్రీ కృష్ణ భగవానుని ప్రార్దిస్తున్నట్లు తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా హుడా కాలనీలో కృష్ణాష్టమి మహోత్సవాన్ని భక్తి, శ్రద్ధలతో సంప్రదాయ బద్ధంగా పూజలు, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను సంజయ్‌కుమార్ అభినందించారు. కాలనీలో అని జాతీయ, సంప్రదాయ పండుగలను వైభవంగా నిర్వహించుకోవడం సంతోషదాయకమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోచమ్మ తల్లి దేవాలయం ప్రధాన కార్యదర్శి మారం సత్యనారాయణ యాదవ్, మాజీ చైర్మన్ రాములు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణుడు ప్రపంచానికి ఇచ్చిన గొప్ప బహుమతి భగవద్గీత

-పీసీసీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:కురుక్షేత్ర సంగ్రామంలో అర్జునుడికి ఇచ్చిన ఉపదేశం ద్వారా శ్రీకృష్ణుడు ప్రపంచానికి ఇచ్చిన గొప్ప బహుమతి భగవద్గీత అని పీసీసీ ఉపాధ్యక్షురాలు,సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ ఒక మనిషికి సంపూర్ణ వ్యక్తిత్వం వికాసాన్ని అందించే మార్గదర్శి భగవద్గీత అన్నారు. యుద్ధ సమయంలో అర్జునుడికి కర్తవ్య బోధ చేయడమే కాకుండా, మానవుడు నిమిత్త మాత్రుడని, సకల విశ్వం తానేనని చాటి చెప్పిన భగవానుడు శ్రీకృష్ణ పరమాత్మ అని అన్నారు.అటువంటి పరమ పురుషుడు నడయాడిన భారతావని పై జన్మించిన ప్రతిఒక్కరి జీవితం పునీతం అవు తుం దన్నారు.భగవద్గీతను ప్రతిఒక్కరు తప్పక చదవాలని,ఇంటి పూజ గదికి పరి మితం చేయకుండా అందులోని మేధస్సును ఆకళింపు చేసుకోవాలన్నారు. తద్వారా జీవితాన్ని సులభం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో వేడుకల నిర్వాహకులు,భక్తులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదిత రులున్నారు.

# క్రీడలను స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్ కాలనీ పార్క్ లో ఉన్న దీప్తి శ్రీనగర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్- 2025 పోటీలో డిఎస్ఎన్ వారియర్స్ జట్టు విజేతలుగా, చెన్నూరు ఛాంపియన్స్ జట్టు రన్నరప్ లుగా నిలిచాయి. గెలుపొందిన విజేతలకు చందానగర్ డివిజన్ సీనియర్ నాయకుడు రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ దీప్తి శ్రీ నగర్ కాలనీ పార్క్ లో దీప్తి శ్రీనగర్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్యాడ్మింటన్ ప్రీమియర్ లీగ్ 2025 నిర్వహించడం చాలా అభినందనీయం అని అన్నారు. క్రీడల పోటీలు అనేవి స్నేహపూరితంగా ఆడుకోవాలని, మిత్రుత్వాన్ని పెంచుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మాజీ డిఎస్పీ సుంకర సత్యనారాయణ, దీప్తి శ్రీ నగర్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరావు, ఓం ప్రకాష్ గౌడ్ , వైస్ ప్రెసిడెంట్ జగదీష్, సెక్రటరీ దుర్గాప్రసాద్ , జాయింట్ సెక్రటరీ చంద్రశేఖర రావు, ట్రెజరర్ శ్రీరామ్, అడ్వైజర్స్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాల్గొన్నారు.

# రాధా కృష్ణుల వేషాధారణలో డి. అనుష-డి. శశిభరత్‌రెడ్డిల ముద్దుల చిన్నారులు డి. కనిష్క-డి ఆర్యనాథ్‌రెడ్డిలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ, మేజర్‌న్యూస్ః శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగను పురస్కరించుకుని తోట అనుష- డి. శశిభ రత్‌రెడ్డిల ముద్దుల10 ఏళ్ళ చిన్నారి డి. కనిష్క,ఐదేళ్ళ బాలుడు డి. ఆర్యనాథ్‌రెడ్డిలు ప్రత్యేకంగా రాధా-కృష్ణుల వేషాధారణలో అందరిని ఎంతో ఆకట్టుకున్నారు. ఈ సంద ర్భంగా తోట అనుష-డి. శశిభరత్‌రెడ్డిల కుటుంబీకులు ప్రత్యేకంగా శ్రీకృష్ణుడి దేవాలయానికివెళ్ళి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# డా. హిమబిందు రమేష్ నాయుడు నివాసంలో ఘనంగా జన్మాష్టమి వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: శ్రీ కృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని షాదాన్ ఉమెన్స్ కాలేజీ ఆఫ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వైస్ ప్రిన్సిపల్ డా. హిమబిందు సీతాఫలమండిలో తన నివాసంలో జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు.

# ఎక్సైజ్ శాఖలో ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్‌లపై కుట్రలు



- కమీషన్ల కోసమే...ప్రమోషన్ల నిలుపుదల
- ఎక్సైజ్ శాఖలో ప్రమోషన్లు ఇవ్వక ఎన్నేళ్ళయింది?
- మంత్రి పేషీలో కదలని ఫైలు
- సీఎం వరమిచ్చినా, మంత్రి పేషీలో అడ్డంకులు సృష్టిస్తున్న ఓఎస్డీ
- హెడ్ ఆఫీసుతో పాటు అన్ని జిల్లాలో ఖాళీలు
- కొత్త మద్యం పాలసీని ఎలా అమలు చేస్తారు
- బీసీ పొలిటికల్ జెఏసి చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్

హిమాయత్, నగర్ మేజర్ న్యూస్ : ఎక్సైజ్ శాఖలో కమీషన్ల కోసమే ప్రమోషన్లు, ట్రాన్ఫర్లు కాకుండా కొందరు అధికారులు కుట్ర చేస్తున్నారని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ ఫైర్ అయ్యారు.
ఆదివారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.
ప్రజా ప్రభుత్వంలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు ప్రమోషన్లు,బదిలీలలతో సంతోషంగా ఉంటే... ఎక్సైజ్ శాఖ ఉద్యోగులు మాత్రం ప్రమోషన్లు, బదిలీలు లేక తీవ్ర మనోవేదన చెందుతున్నారు.
డిపిసి గడువు ఈనెల 31 వ తేదీకి ముగుస్తుందని, ఈ లోపు పదోన్నతులు ఇవ్వకుంటే మళ్ళీ ఏడాది సమయం పట్టే అవకాశం ఉందన్నారు.మూడు డిపార్టుమెంట్లు వెరిఫై చేసి పంపి నెల రోజులు కావస్తున్నా...మంత్రి ఓఎస్డీ అడ్డుపడుతున్నారన్న సమాచారం తమకుందన్నారు.డిప్యూటీ కమిషనర్లు, జాయింట్ కమిషనర్లు అయితే లంచాలు రావని మంత్రి సంతకం కాకుండా ఓఎస్డీతో చెప్పిస్తున్నారన్నారు.ఎక్సైజ్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ కమిషనర్, డిప్యూటి కమిషనర్లు రెండు, మూడు పోస్టులలో ఇంచార్జీలుగా పని చేస్తున్నారన్నారు.ఇంచార్జీలకు మేలు చేసేందుకు రూ .30 లక్షల లంచం కూడా ఓఎస్డీ పుచ్చుకున్నట్లు అతనిపై ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు.
రాబోవు కొత్త టెండర్లలో డబ్బులు దండుకోవడం కోసమే ప్రమోషన్లకు అడ్డు తగులుతున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కమిషనర్ కార్యాలయంతో పాటు అన్ని జిల్లాలో ఖాళీలుంటే, కొత్త మద్యం పాలసీని ప్రభుత్వం ఎలా అమలు చేస్తుందని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి ఒక్క రోజులోనే ఫైల్ క్లియర్ చేసి పంపిస్తుంటే, మంత్రి పేషీలో మాత్రం నెల రోజులు కావస్తున్నా క్లియర్ చేయడం లేదన్నారు.రంగారెడ్డి, ఖమ్మం, ఆదిలాబాద్ డిప్యూటీ కమిషనర్ల పోస్టింగులు సైతం నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారన్నారు.
ఎనిమిదేళ్లుగా బదిలీలు జరగక ఎక్సైజ్ కానిస్టేబుళ్లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని, సీఎం వరమిచ్చినా మంత్రి పేషీలో అడ్డంకులు సృష్టించడం తగదని ఓఎస్డీ తీరుపై మండిపడ్డారు.
ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి ప్రమోషన్లు, బదిలీలు త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోటూరి రవీందర్ గౌడ్, నాయకులు గాలిగల్ల సాయిబాబా, రేనట్ల మల్లేష్, దివాకర్ గౌడ్, యశ్వంత్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సంస్కృతి ఎంతో గొప్పది : బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు




రవీంద్ర భారతి , మేజర్ న్యూస్ 17: భారతీయ సంస్కృతి ఎంతో గొప్పదని, దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శ్రావణ సుమనోహరాలు కదంబ కార్యక్రమాన్ని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామచందర్ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా కళాకారులను ప్రోత్సహిస్తూ.. అనేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు . భారతీయ సంస్కృతికి విదేశాల్లో సైతం ఎంతో ఆదరణ ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. ప్రముఖ నటులు డా.సుమన్ తల్వార్ మాట్లాడుతూ.. సినీ రంగంలో అనేక సమస్యలు ఉంటాయని, వాటిని ఎదుర్కొని ముందుకు వెళ్ళటం కొంచం కష్టమైన పనే అయినప్పటికీ ఆటుపోట్లను తట్టుకోక తప్పదన్నారు .చిన్నారి ప్రజ్ఞ చేసిన కూచిపూడి నృత్యం ఎంతో అలరించిందని, భారతి, కల్యాణి,రాము,వెంకటేష్,వర్షిణి పద్మావతి లు చాలా అద్భుతంగా పాటలు పాడారని, ఆ పాటలు వింటూ తాను మైమరచిపోయానన్నారు . అనంతరం కళాకారులను సత్కరించి జ్ఞాపికలు అందచేశారు. కార్యక్రమానికి బుర్రా మోహనకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించగా
యువ కళా వాహిని అధ్యక్షులు లంక లక్ష్మీనారాయణ సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో పద్మజ విశ్వాస్,శ్రీవాణి, రత్నమాల, తత్వ ఆకాడమి వ్యవస్థాపకులు దాచేపల్లి విక్రమ్ పాల్గొన్నారు.




# జిహెచ్ఎంసి ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్‌కు న్యాయం చేస్తా : కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: జిహెచ్ఎంసి ట్రాన్స్పోర్ట్ విభాగంలో పనిచేస్తున్న డ్రైవర్స్ కు న్యాయం చేస్తానని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. ఆదివారం జిహెచ్ఎంసి ట్రాన్స్పోర్ట్ విభాగంలో పనిచేస్తున్న డ్రైవర్స్ 18 మంది పివిఎన్ కాలనీ లోని కార్పొరేటర్ ఆఫీస్ లో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా డ్రైవర్లు మాట్లాడు తూ, జీహెచ్ఎంసీ లో తాము 101 మంది పని చేస్తున్నామని, తమ వెహికల్స్ ఆపేసి పాత బండ్లు తీసేయాలని, కొన్ని నడిపియాలని, మరి కొన్ని ఆపేయమని అధికారులు అంటున్నారని వారు వాపోయారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్ ప్రేమ్ కుమా ర్, జీహెచ్ఎంసీ, సీటీఓ, జోనల్ కమిషనర్ తో ఫోన్ లో మాట్లాడారు. వీళ్ళు గత 30 సంవత్సరాల నుంచి ఇదే ట్రాన్స్పోర్ట్ ను నమ్ముకొని బ్రతుకుతున్న వీరికి తగిన న్యాయం చేయాలని కార్పొరేటర్ కోరారు. ఈ కార్యక్ర మంలో ప్రెసిడెంట్ ఆకుల శ్రీనివాస్, జరుద్దీన్, బాలకృష్ణ, మల్కాజ్గిరి అధ్యక్షులు సంజు, సంజీవ్, బాబురావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులు...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ తైక్వాండో అసోసియేషన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి. కృష్ణ, మీర్ వహాజ్ అలీఖాన్ అన్నారు. , గాంధీనగర్ డివిజన్ గాంధీనగర్ కెనరాబ్యాంక్ ,జీహెచ్ఎంసీ ప్లే గ్రౌండ్లో తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ హైదరా బాద్ డిస్ట్రిక్ట్ టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ బి. కృష్ణ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్, కలర్బెల్ట్ సర్టిఫికెట్ల సర్టిఫికెట్లు 50 , మంది కి పొందిన విద్యార్థులు తైక్వాండో ప్రదర్శనలు జరిగాయి. ఈసందర్భంగా ,, కృష్ణ ,మాట్లాడుతూ సర్టిఫికెట్లు, బెల్టు పొందిన విద్యార్తులను అభినందించారు. మహిళలు కూడా మార్షల్ ఆర్ట్స్ నేర్చు కుంటే రక్షణ కోసం ఉపయోగ పడుతుందన్నారు. ఎగ్జామినర్ మాస్టర్ సంజయ్, కోచ్లు స్వామి, రాకేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో శ్రీకృష్ణ వేషధారిలో అలరించిన చిన్నారి జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్



నావిష్ వీ.9నెలల బాబు..చిన్ని క్రిష్ణునిగా అలారిస్తున్నాడు కదూ!! : ముషీరాబాద్ మేజర్ న్యూస్

# ఫిల్మ్‌నగర్‌లో మల్టీస్పెషాలిటీ డెంటల్ క్లినిక్ ప్రారంభం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్:తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ గారి చేతులమీదుగా ఫిల్మ్‌నగర్, జూబ్లీహిల్స్‌లో Vee Dentes మల్టీస్పెషాలిటీ డెంటల్ క్లినిక్ ప్రారంభమైంది. ఆధునిక డిజిటల్ డెంటిస్ట్రీ సాంకేతికతతో, ఫైన్లెస్ ఇంప్లాంట్స్, లేజర్ థెరపీ, మైక్రో సర్జరీలు, అస్తేతిక్ డెంటిస్ట్రీ వంటి సేవలు అందించనున్నట్టు డాక్టర్ వీరేంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ సౌజన్య రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా స్పీకర్ గారు మాట్లాడుతూ, “ఆరోగ్యం, విద్య రంగాలకు తెలంగాణ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం వైద్యుల పవిత్ర బాధ్యత” అన్నారు.

# పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తా : దుర్గాప్రసాద్



**బీజేపీ జిల్లా కార్యదర్శిగా కళ్యాణి దుర్గాప్రసాద్ నియామకం**

కూకట్ పల్లి మేజర్ న్యూస్: శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీకి చెందిన సీనియర్ నాయకులు కళ్యాణి దుర్గాప్రసాద్ రంగారెడ్డి అర్బన్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఎన్నో ఏళ్లుగా పార్టీకి, జిల్లా ప్రజలకు విశేష స్థాయిలో సేవలందిస్తున్న దుర్గాప్రసాద్ ను జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా పని చేస్తూ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరిని కలుపుకుని ముందుకు సాగుతానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే ధ్యేయంగా పని చేయాలని ఆయన పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శిగా నియమితులైన దుర్గాప్రసాద్ ను పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం కళా వేదికపై ఘనంగా కృషం వందే జగద్గురం నృత్య ప్రదర్శన

▶▶ శ్రీ రమణ ఆర్ట్స్ కళాకారులచే శ్రీ కృష్ణ రాయబారం పద్య నాటిక ప్రదర్శన ▶▶ పెద్దలు, కళాకారులకు సత్కారం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని శ్రీ రమణ ఆర్ట్స్ వారి ఆధ్వర్యంలో స్వర్గీయ దేవు ధనంజయ చారి స్మృత్యర్థం తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సహాయ సహకారాలతో ఆగస్టు 15వ తేదీ సాయంత్రం వనస్థలిపురంలోని సంజనగూడు శ్రీ రాఘవేంద్ర స్వామి వారి మఠం కళా వేదికపై టి. పద్మలత లయ డాన్స్ అకాడమీ విధ్యార్దులచే కృష్టం వందే జగద్గురుం నృత్య ప్రదర్శన, శ్రీర మణ ఆర్ట్స్ సీనియర్ కళాకారులచే శ్రీ కృష్ణ రాయబారం పద్య నాటిక ప్రదర్శన నిర్వహించారు. ఈ పద్య నాటిక ప్రదర్శన శయన దృశ్యంలో శ్రీ కృష్ణుడుగా యస్. రామాచారి, అర్జునుడుగా బి. రాములు, దుర్యోధనుడుగా చిట్టి బాల నాగేశ్వర్‌రావు, రాయబార దృశ్యంలో శ్రీ కృష్ణుడుగా యస్. అంజిరెడ్డి, దుర్యోదనుడుగా యమ్. సాల్వాచారి, కర్ణుడుగా యమ్. వెంకటరమణ, వికర్ణుడుగా ఆర్. లింగమయ్య, ధృతరాష్ట్రుడుగా వి.పి.కె బసవయ్య, భీష్మడుగా వి. ఎల్. నరసింగరావు, అశ్వత్థామగా డి. జంగయ్య, విదురుడుగా వేదనబొట్ల శాస్త్రి, ద్రోణుడుగా యం. రామ్మోహన్‌రావులు న టించి ప్రేక్షకుల ఆదరణను చూరగొన్నారు. నాటక ప్రదర్శనకు సంగీత సహకారం అబ్బూరి వెంకటస్వామి, పి. మంగపతిరావులు అందించగా, మేకప్ పరమేష్ అండ్ పార్టీ,వీడియో సురేష్, మైక్ సహకారం పూర్ణచంద్రారావు, రంగాలంకరణ ఎల్. బుగ్గయ్య, రంగోద్దీపన నాగరాజు లు నిర్వహించారని నిర్వాహకులు తెలిపారు. దేవు శోభన్‌బాబు, దేవు సురేష్ బాబు,దేవు మహేష్ బాబు ల సమర్పణలో జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా పెద్దలు, కళాకారులకు చిరు సత్కారం జరిగిందని కార్యక్రమ సమన్వయం కర్త, శ్రీ రమణ ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి వి. సూర్యప్రకాష్, కార్యక్రమ సంచాలకులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులు, సమర్పకులు దేవు శోభన్‌బాబు దంపతులు ఈ సందర్భంగా పెద్దలకు, కళాకారులకు సత్కారం చేశారు. కార్యక్రమం సహాయకులుగా ఎల్. బుగ్గయ్య, నాట్య గురు టి. పద్మలతలు వ్యవహరించగా శ్రీ రమణ ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి వి. సూర్యప్రకాష్ వ్యాఖ్యతగా వ్యవహరించారు. సిహెచ్‌విఆర్‌కె మూర్తి వందన సమర్పణతో ముగిసిన ఈ కార్యక్రమంలో మఠం నిర్వాహకులు కె. లక్ష్మినారాయణ, ఎస్. శ్యామ్‌ప్రసాద్, మర్రి కృష్ణమూర్తి, సిహెచ్. మంగపతిరావు, మెళ్లూరి సత్యనారాయణ, టి. యాదగిరిరావు, వి. వేణుగోపాలచారి, కందుకూరు ప్రసాద్, ఎస్. రామచంద్రరావు, అడుసుమల్లి గోపాలక్రిష్ణ, జంధ్యాల సుబ్బలక్ష్మి, కొప్పోలు జగన్నాధరావు, కె.ఎస్.ఆర్ ఆంజనేయులు, పంగలి సాంబశివరావు, రవిశర్మ, చాగంటి దుర్గాప్రసాద్, కె.వై చారి, పరిమి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: రాబోయే గణేశ్ నవరాత్రి-2025 ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాజీవ్‌నగర్ కాలనీలో చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. కాలనీలోని ప్లే గ్రౌండ్‌లో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను బాల, బాలికలకు నిర్వహించారు. ఈ పోటీలను అధ్యక్షులు కిలారి మనోహర్, ప్రధాన కార్యదర్శి బాలయ్య చౌదరి, కమిటీ నేతలు సత్యనారాయణ, రజిని, కిరణ్, రాజు, సుబ్బ రాఘవయ్య, కోచ్ గఫార్ పర్యవేక్షించారు.

## అమన్ వేదికలో ఘనంగా మాజీ మేయర్ జన్మదిన వేడుకలు

గర్ల్స్ హోంకు డబుల్ డోర్ ఫ్రిడ్జ్ గిఫ్ట్.. మాజీ మేయర్ కార్తీక రెడ్డి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఘనంగా మాజీ మేయర్ కార్తీక రెడ్డి జన్మదిన వేడుకలు. అమన్ వేదిక గర్ల్స్ హోమ్‌కు డబుల్ డోర్ ఫ్రిడ్జ్ వితరణ. గ్రేటర్ హైదరాబాద్ తొలి మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. సీతాఫలమండిలోని అమన్ వేదిక బాలిక హాస్టల్‌ను సందర్శించారు. విద్యార్థుల మధ్య కార్తిక రెడ్డి బర్త్‌డే కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా అమన్ వేదిక హోమ్‌కు విద్యార్థుల సౌకర్యార్థం డబుల్ డోర్ ఫ్రిడ్జ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బండా చంద్రారెడ్డి, వీరన్న, కనకట్ల హరి, నరహరి, మహేష్ యాదవ్, శ్రవణ్ గౌడ్, వెంకటేష్, రమేష్, నరేష్, శివారెడ్డి, కుమారస్వామి, సంపత్, చరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి,కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ ధ్వజ స్తంభ ప్రతిష్ఠ మహోత్సవం



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ప్రకాష్ నగర్ కాలనీలో గల శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజ, శిఖర, సహిత కాశీ విశ్వేశ్వర స్వామి నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్, దాత్రినాథ్ గౌడ్, ప్రకాష్ నగర్ కాలనీ అధ్యక్షుడు చింతకింది పవన్ గౌడ్,నరేందర్ గౌడ్,యాదగిరి గౌడ్, గౌడ్,బాలింగ్ రమేష్ గౌడ్,బెనర్జీ,శ్రీనివాస్ గౌడ్, పరమేశ్వర్ ముదిరాజ్,రాజారాం, బాలరాజ్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,రవి,మల్లేష్ ,రమేష్,వెంకట్ రెడ్డి, రాజేశ్వర్ రావు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నయన మనోహరం.. కూచిపూడి నృత్యమాలిక





మాదాపూర్,మేజర్ న్యూస్ : మాదాపూర్ శిల్పారామం లో శ్రీ సాయి నటరాజ అకాడమీ అఫ్ కూచిపూడి డాన్స్ గురువు డాక్టర్ రమాదేవి రసోల్లాస్ నృత్య ఉత్సవాన్ని నిర్వహించారు. ధెబ్జాని ఛటర్జీ భరత నాట్య ప్రదర్శనలో మీరా భజన, టాగోర్ సంగీత గీతం , డాక్టర్ మధుసూదన్ భరతాంజలి కేరళ నటనం ప్రదర్శనలో కృష్ణ గాధ, శ్రీ రామ చంద్ర కృపాలు అంశాలను, ఎస్ రమ్య ప్రదీప్ భరత నాట్య ప్రదర్శనలో శబ్దం, తిల్లాన అంశాలు, డాక్టర్ అతిరా, సౌమ్య రామస్వామి కూచిపూడి నృత్య ప్రదర్శనలో కృష్ణ జనన శబ్దం, కళింగ అర్ధనా తిల్లాన అంశాలను ప్రదర్శించారు. నాట్య కళా కుశల సాగర అవార్డు 2025 ని పియల్ భట్టాచార్య కి ఇచ్చి సత్కరించారు. ఎస్ పి భారతి ముఖ్య అతిథిలుగా హాజరై కళాకారులందరిని సత్కరించారు.

## బచ్‌పన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

▶▶ ఆకట్టుకున్న చిన్నారుల ప్రసంగాలు - దేశ భక్తి గీతాల ఆలాపన - నృత్య ప్రదర్శనలు ▶▶ విధ్యార్దులకు ఆటల పోటీలు - విజేతలకు బహుమతుల ప్రధానం

▶▶ విద్యార్దులు చిన్నతనం నుంచే శాస్త్ర, సాంకేతిక రంగాలలో రాణించాలి

▶▶ బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్స్ రీజినల్ డైరెక్టర్ కె. శ్రీ కాంత్‌రెడ్డి








వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ స్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నయాభారత్ పేరిట ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా బచ్‌పన్ అకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ కె. శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఎస్ కల్పవల్లి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. పిల్లలలో చిన్నప్పటి నుంచే పట్టుదల అనేది ఉండాలని ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ కె. శ్రీ కాంత్ రెడ్డి తెలిపారు. విధ్యార్దులు విద్యతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగాలలో రాణించాలని అందుకనుగుణంగా బచ్‌పన్‌లో సరైన శిక్షణ ఉంటుందని తెలిపారు. వేడుకలలో భాగంగా విధ్యార్దులకు పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి విజేతలైన వారికి ముఖ్య అతిధులు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో భాగంగా విధ్యార్దులు తమ ప్రసంగాలు, దేశ భక్తి గీతాల ఆలాపన, నృత్య ప్రదర్శనల ద్వారా వీక్షకులను కనువిందు చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న స్కూల్ అడ్మిన్ బృందం, ఉపాధ్యాయ బృందం, సబ్ స్టాఫ్, విధ్యార్దులు, తల్లిదండ్రులు రాకతో వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి.


## బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావును మర్యాద పూర్వకంగా కలిసిన అఖిల భారత

▶▶ విశ్వకర్మ మహాసభ ప్రతినిధులు ▶▶ విశ్వకర్మల సమస్యలను వివరించిన నాయకులు ▶▶ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న నారపరాజు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావును అఖిల భారత విశ్వకర్మ మహాసభ నాయకులు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. విశ్వకర్మ కార్పోరేషన్ లేక పోవడం మూలంగా విశ్వకర్మలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని, ఉప్పల్ భగాయత్ ఆత్మ గౌరవ ట్రస్ట్ కమిటి విస్తరణలో భాగంగా సంఘాలను, అన్ని జిల్లా, మండల సభ్యులను భాగస్వామ్యం చేయాలని తదితర సమస్యలను రామచంద్రరావు దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన రామచంద్రరావు సెప్టెంబర్ 17వ తేదీ జరిగే విశ్వకర్మ యజ్ఞానికి తప్పకుండా హాజరై ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. రామచంద్రరావును కలిసిన వారిలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంకోజు లింగాచారి, కోశాధికారి అవంచ మురళీధర్, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఇంద్రాల అశ్విని, కార్యదర్శి బోనాల ఇందిర, కార్యదర్శి జయశ్రీ తదితరులు ఉన్నారు.

## శ్రీ కృష్ణస్వామికి ప్రత్యేక పూజలు



వెంగళరావునగర్, మేజర్ న్యూస్: కృష్ణాష్టమి సందర్భంగా సాయిబాబా వెంగళరావు నగర్ డివిజన్ పరిధిలోని జవహర్‌నగర్ సాయిబాబా దేవాలయం ప్రాంగణంలోని శ్రీ కృష్ణస్వామికి శనివారం ప్రత్యేక క్షీరాభిషేకం, విశేష అలంకారం నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు గోలి మల్లారెడ్డి, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రెడాయ్ ప్రాపర్టీ షోలో ఆకట్టుకుంటున్న రఘురామ్ ఇన్‌ఫ్రా

**- స్పాట్ బుకింగ్ చేసుకునేవారికి ఉచితంగా ఈవీ బైక్ బహుమతి   - తాజా డ్రోన్ వీడియోతో అక్కడిక్కడే ప్రాజెక్టు సందర్శన**




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: నగరంలో జరుగుతున్న క్రెడాయ్ ప్రాపర్టీ షోలో రఘురామ్ ఇన్‌ఫ్రా వారి స్టాల్ అందరినీ ఆకట్టుకుంటోంది. హైదరాబాద్ నగరంలో ఉన్న చాలామంది బిల్డర్లు ఇక్కడ తమ ప్రాపర్టీలను ప్రదర్శిస్తున్నారు. రఘురామ్, ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్ కలిసి డెవలప్ చేస్తున్న వ్యూ రెసిడెన్సీ, అలాగే రఘురామ్ ఇన్‌ఫ్రా సొంతంగా చేస్తున్న బాలానగర్‌లోని ఎ2ఎ హోం ల్యాండ్ ప్రాజెక్టుల వివరాలను ఇక్కడ ప్రదర్శిస్తున్నారు.  బాలానగర్‌లోని ఎ2ఎ హోం ల్యాండ్ ప్రాజెక్టు పూర్తి గేటెడ్ కమ్యూనిటీ. ఇందులో అత్యంత అందుబాటులో కేవలం రూ.1.5 కోట్ల నుంచే త్రీ బెడ్రూం ఫ్లాట్లను సొంతం చేసుకోవచ్చు. ఇందులో సప్త చక్రాల థీమ్‌తో యోగా చేసుకోవడానికి అద్భుతమైన ప్రాంతం ఉంది. ఇది కూకట్‌పల్లి వై జంక్షన్‌కు అత్యంత సమీపంలో ఉంటుంది. దీనిచుట్టూ మంచి గ్రీనరీ ఉంటుంది. సాధారణంగా బాలానగర్ అనగానే పారిశ్రామిక ప్రాంతం అనుకుంటారు గానీ, కొన్ని ఎకరాల్లో విస్తరించిన పచ్చదనం ఉంటుంది.

ఉత్తర, మధ్య హైదరాబాద్‌లు కలిసే ప్రాంతంలో ఉన్న బాలానగర్‌కు ఎక్కడినుంచైనా చేరుకోవచ్చు. ఔటర్ రింగ్‌రోడ్డు కొన్ని నిమిషాల దూరంలోనే ఉండడం,జూబ్లీ బస్ స్టేషన్ (జేబీఎస్), సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, మెట్రోరైలు అన్నీ దగ్గరలో ఉండడంతో నగరంలో ఏమూలకైనా ఇక్కడినుంచి వెళ్లచ్చు. హైటెక్ సిటీ, జీనోమ్ వ్యాలీ, రక్షణ సంస్థలు, ప్రభుత్వరంగ సంస్థలకు వెళ్లడానికైతే బాలానగర్‌కు మించిన ప్రాంతం మరోటి లేదు. స్థానిక ప్రాంతం కూడా సామాజికంగా, వాణిజ్యపరంగా మంచి కేంద్రంగా మారుతోంది. షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్లు, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు.. వీటన్నింటితో బాలానగర్ మంచి జీవనశైలికి, స్వయం సమృద్ధికి మారుపేరుగా రూపొందుతోంది. మహీంద్రా యూనివర్సిటీ, మల్లారెడ్డి హెల్త్ సిటీ లాంటి విద్యాసంస్థలు ఈ ప్రాంతానికి వన్నెతెచ్చాయి. ఇంకా అనేక ప్రముఖ స్కూళ్లు, కాలేజీలు ఉన్నాయి. అగ్రశ్రేణి ఆస్పత్రులు కూడా సమీపంలోనే ఉన్నాయి. దాంతో ఆధునిక కుటుంబాలకు కావల్సిన అన్ని అవసరాలూ ఇక్కడ తీరుతాయి. ఎక్కడినుంచైనా వెళ్లొచ్చే సౌలభ్యం, అన్నిరకాల జీవనశైలులు, సౌకర్యవంతమైన ప్రాంతం కావడంతో నగరాల్లో ఇళ్లు కొనాలనుకునేవారికి ఇది అనువైన ప్రాంతంగా మారింది.  అలాగే సీనియర్ సిటిజన్లు, యువతరం కూడా రెండు క్లబ్ హౌస్‌లను ఆస్వాదించవచ్చు. ఈ రెండూ కలిపి లక్ష చదరపు అడుగులకుపైగా విస్తీర్ణంలో ఉంటాయి. ఇక్కడ ఎవరైనా పనిచేసుకోవడానికి, ఆడుకోవడానికి, ఆస్వాదించడానికి.. సమగ్రంగా జీవించడానికి అనుకూలంగా ఉంటుంది. అలాగే క్రెడాయ్ ప్రాపర్టీ షోకు వచ్చి.. ఇక్కడ స్పాట్ బుకింగ్ చేసుకునే కస్టమర్లకు ఒక ఈవీ బైక్ కూడా ఉచిత బహుమతిగా అందిస్తున్నారు. మెయిన్ హాల్లోని డి5లోనే రఘురామ్ బిల్డర్స్ స్టాల్ ఉండడంతో కస్టమర్లు బాగా వస్తున్నారు. ఆదివారం మరింతమంది వచ్చి చూసి తెలుసుకునే అవకాశం ఉంది. ఇక్కడ ఏఐ బాట్ సాయంతో కస్టమర్లే స్వయంగా ప్రాజెక్టు వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. అలాగే డ్రోన్ వీడియో సాయంతో తాజా పరిస్థితి కూడా వారికి తెలుస్తోంది.  రఘురామ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ సీఎండీ ఎంఎస్ ఆనందరావు, డైరెక్టర్లు వివేక్ ఆనందరావు, చేతన్ ఆనందరావు, అరవింద్ ఆనందరావు ప్రమోటర్లుగా ఉన్న ఎ2ఎ హోం ల్యాండ్ ప్రాజెక్టు క్రెడాయ్ ప్రాపర్టీ షోలో అందరి దృష్టినీ ఆకట్టుకుంటోంది.




# సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మగౌరవ సభ

**తెలంగాణ సి.పి.ఎస్ ఉద్యోగుల సంఘం(TGCPSEU)**

**రాష్ట్ర అధ్యక్షులు -లింగమొల్ల దర్శన్‌గౌడ్**

హైదరాబాద్ , మేజర్ న్యూస్: ఉద్యోగులకు భద్రత లేని సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉద్యోగులు వృద్ధాప్యంలో పదవీవిరమణ అనంతరం ఆత్మగౌరవంతో జీవించాలని కోరుతూ సెప్టెంబర్ 1 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ నిర్వహిస్తున్నామని తెలంగాణ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లింగమొల్ల దర్శన్ గౌడ్ తెలిపారు.హైదరాబాద్ లొ యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సి.పి.ఎస్ రద్దుచేసేవరకు రాజీలేని పోరాటం చేస్తామని,అధిక సంఖ్యలో సి.పి.ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై సి.పి.ఎస్ ఉద్యోగుల ఆత్మ గౌరవసభ ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.రామకృష్ణ మాట్లాడుతూ..... ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు చేరుస్తూ ప్రభుత్వాని ప్రజలకు మధ్య వారధిగా సుమారు 30-35 సంవత్సరాలు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఈ సి.పి.ఎస్ విధానం వల్ల పదవీవిరమణ అనంతరం వృద్ధాప్యంలో పెన్షన్,హెల్త్ కార్డులు లేక  ఆర్థిక, అనారోగ్య సమస్యలతో మానసిక ఆందోళన చెందుతున్నారని, ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత కాబట్టి ఉద్యోగులకు,ప్రభుత్వానికి ఆర్థిక భారంగా మారిన సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగవెల్లి ఉపెందర్ మాట్లాడుతూ......లి పాత పెన్షన్ ప్రకటన కోసం రాష్ట్రంలోని 2 లక్షల పై చిలుకు సి.పి.ఎస్ ఉద్యోగుల కుటుంబాలు ఆశగా ఎదురుచూస్తున్నాయని, ఉద్యోగుల ఆకాంక్షను గుర్తించిన తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో మ్యానిఫెస్టోలో పెట్టినప్పటికీ కాలయాపన చేయడంతో పదవీవిరమణ పొందిన ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని సి.పి.ఎస్ విధానం రద్దు ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యం అని ఉద్యోగులు భలంగా విశ్వసిస్తున్నారని  ప్రభుత్వం త్వరగా సి.పి.ఎస్ విధానాన్ని రద్దుచేసి 1980 రివైజ్డ్ పెన్షన్ రూల్స్ ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తూ ప్రకటించి రాష్ట్రంలోని రెండు లక్షల పై చిలుకు ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాలలో వెలుగులు నింపాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లెక్కల వీరేశం,మంగ నర్సింహులు,మారం లింగారెడ్డి,లింగం శ్రీనివాస్, క్రిష్ణారావు, మున్నూరు నాగన్న,శోభన్,శిరందాసు రాందాసు,సందీప్  ,భూలక్ష్మి ,ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టం ప్రకారం 8 గంటలు చెయ్యడానికి సిద్ధం

**-నిర్మాతలు దయ  చూపడం లేదు -కార్మికులపై బ్రహ్మాస్త్రాలు వేయడం తగ్గదు  -నిర్మాతలు ఇచ్చిన అగ్రిమెంట్ ప్రకారమే అడుగుతున్నాం  -వేతనాలు మూడేళ్ళకొకసారి పెంచడానికి ఎందుకు వివక్షత  -ప్రభుత్వ జోక్యం అవసరం  -చిరంజీవి, బాలకృష్ణ వంటి సినీ పెద్దలు జోక్యం చేసుకోవాలి  - సినీ ప్రొడక్షన్ యూనియన్ ఆవేదన**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కష్టం వచ్చినప్పుడు ఆదుకోవాల్సిన నిర్మాతలే కార్మికులకి అండగా లేకపోతే ఎవ్వరికీ చెప్పుకోవాలని తెలుగు సినీ అండ్ టీవీ డిజిటల్ ప్లాట్ ఫార్మ్ ప్రొడక్షన్ సెట్ అసిస్టెంట్స్ యూనియన్ సభ్యులు ఆవేదన చేసారు. జూబ్లీహిల్స్ డివిజన్ లో యూనియన్ కార్యాలయం లో మహిళా వర్కర్స్ యూనియన్ సభ్యులతో కలిసి తెలుగు సినీ అండ్ టీవీ డిజిటల్ ప్లాట్ ఫార్మ్ ప్రొడక్షన్ సెట్ అసిస్టెంట్స్ యూనియన్ సభ్యులు మీడియా సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. యూనియన్ అధ్యక్షులు బాసాటి కృష్ణ, ప్రధాన కార్యదర్శి లంకా రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి పుట్టా ప్రసాద్ బాబు మాట్లాడుతూ సినీ కార్మికులకు నిర్మాతలు దేవుళ్లు అని, వాళ్లు బాగుంటే ఇండస్ట్రీ బాగుంటుందని, అలాంటి నిర్మాతలు సినీ కార్మికులకు అండగా వుండాలని, అలాంటిది మూడేళ్ళకు ఒక్కసారి పెంచాల్సిన వేతనాలు అడిగితే కార్మికులు శత్రువులుగా కనబడటం శోచనీయమని అన్నారు. సినీకార్మికులు ఎపుడు రోడ్ ఎక్కలేదని, ఫిల్మ్ ఛాంబర్ మార్గదర్శకాలు పాటిస్తామని అన్నారు. ప్రస్తుతం 1280/- ఇస్తున్న రోజు వారి వేతనం చాలడం లేదని , నిర్మాతలు చేసిన అగ్రిమెంట్ ప్రకారం మూడేళ్లకొకసారి 30% వేతనాలు పెంచేందుకు సిద్దమయ్యి గతం లో నిర్మాతలు అగ్రామెంట్ ఇచ్చారని, దాని ప్రకారం మూడేళ్ల తర్వాత వేతనాలు పెంచాలంటే మీనమేషాలు లెక్కపెడతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. నేడు నిత్యావసర సరుకు, ఇంటి అద్దె ధరలు ఆకాశాన్నంటుతున్నాయని కార్మికుల బ్రతుకులు చిన్నాభిన్నం అవుతున్నా సినిమా పిచ్చితో పనిచేస్తున్నామని అన్నారు. అవగాహన లేని నిర్మాతలు లేనిపోని విధంగా మాట్లాడుతున్నారని, నెలకు 10-15 రోజులు షూటింగ్ షూటింగ్ ఉండటం గగనమని, షూటింగ్ ఉన్నపుడు వచ్చిన డబ్బుతోనే లేనప్పుడు కూడా జీవితం సాగించాల్సి ఉంటుందన్నారు. ప్రొడక్షన్ అసిస్టెంట్స్ అంటే హేళనగా చూస్తున్న కొందరు నిర్మాతల తీరు మారాలని తెలిపారు. ప్రస్తుతం ఉదయం 6 నుంచి సాయింత్రం 6 వరకు షూటింగ్ కాల్షీట్ వుందని, తెల్లవారు జాము 4 గంటలకు లేచి పని ప్రారంభిస్తేనే తప్ప షూటింగ్ లొకేషన్ కి వెళ్లలేమని, ఇప్పుడు ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటలవరకు అనడం విడ్డూరంగ వుందన్నారు. కొందరు యూనియన్లను మాఫియా తో పోల్చడం ఆందోళన కలుగుతుందన్నారు. యూనియన్ సభ్యులకు మెంబర్ షిప్ ఇచ్చిన వాలా సంక్షేమం చూస్తున్నామని, సభ్యులకు యూనియన్ తరుపున ఇళ్ల స్థలాలు అందజేయడమే కాకుండా హెల్త్ ఇన్స్యూరెన్స్ కూడా అందజేస్తున్నట్టు పేర్కొన్నారు. సభ్యులకు అండగా వుండే తమకు నిర్మాతకు సపోర్ట్ కొరవడించన్నారు. ప్రతి రెండునెలలకొకసారి జనరల్ బాడీ నిర్వహించి సభ్యులతో  అన్ని సమస్యలు చర్చిస్తామన్నారు. సభ్యులందరికీ స్కిల్ శిక్షణనిచ్చి సర్టిఫికేట్స్ కూడా పొందినట్టు పేర్కొన్నారు. ఆదివారం షూటింగ్ ఉంటె డబల్  కి బదులు సింగిల్ కాల్ షిట్ ఇస్తామనడం విడ్డూరం అన్నారు. ప్రభుత్వ జోక్యం అవసరమన్నారు.

25 ఏళ్లగా ఎప్పుడు రోడ్ పై రాని కార్మికులు నేడు వచ్చారంటే ఎవ్వరూ కారణం అని ప్రశ్నించారు. ఎవ్వరో చేసిన పనికి తమను బాధ్యులని చెయ్యడం ఘోరమన్నారు. గతం లో ఇండస్ట్రీ కి పెద్ద దిక్కు ఉండేవారని, చిరంజీవి, బాలకృష్ణ వంటివారు కలుగ జేసుకొని కార్మికులకి న్యాయం చెయ్యాలన్నారు. ప్రభుత్వం చొరవతీసుకొని తమ సమస్యలు వినాలని, నిర్మాతలతో చర్చించాలన్నారు.

మహిళా వర్కర్స్ ఆవేదన

సినీ ఇండస్ట్రీ 24 క్రాఫ్ట్ లో ఒకరైన మహిళా వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లలిత, కార్యదర్శి చంద్రకళ, కోశాధికారి శ్యామల మాట్లాడుతూ 170 మంది సభ్యులున్న తమ యూనియన్ సభ్యుల సమస్యలు పరిష్కరించాలని
నిర్మాతలు తమపై వివక్షత చూపడం తగదని, తమ న్యాయమైన కోర్కెలు తీర్చాలని, ఇందుకు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు.


# నగరంలో జిల్లాల ఆటోలను నిషేధించాలి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ నగరంలోకి వివిధ జిల్లాల నుంచి వస్తున్న ఆటోలను నిషేధించాలని ఐ ఎల్ డబ్ల్యు ఎఫ్ డ్రైవర్స్ బందు అసోసియేషన్ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఐ ఎల్ డబ్ల్యు ఎఫ్(ఇన్ ఫార్మల్ లేబరస్, డ్రైవర్స్ ఫెడరేషన్) డ్రైవర్స్ బందు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సెట్విన్ మాజీ చైర్మన్, ఐ ఎల్ డబ్ల్యూ ఎఫ్ చైర్మన్ మీర్ ఇనాయత్ అలీ బక్రీ ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర అధ్యక్షుడు అక్రమ్ ఖాన్ తో కలిసి మాట్లాడారు. నగరంలో పర్మిట్ ఆటోలు రెండు లక్షలు ఉంటే, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి నగరానికి నాలుగు లక్షల ఆటోలు వస్తున్నాయని తెలిపారు. పర్మిట్ లేని జిల్లాల ఆటో డ్రైవర్లు నగరంలోని ఆటో డ్రైవర్ల పై దాడులు చేస్తూ అనేక సమస్యలకు కారణమవుతున్నారని అన్నారు. వీరిని అంటనే నగరంలోకి రాకుండా అదుపు చేయాలని కోరారు. ఆటో మీటర్ చార్జీలు పెంచక 20 ఏండ్లు గడిచిన నేపథ్యంలో చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రాపిడో, ఓలా, ఉబెర్ బైకులను నిషేధించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు నెలకు ఇస్తానన్న రూ .12,500 వెంటనే ఇవ్వాలని తెలిపారు. తమ సమస్యలపై ముఖ్యమంత్రి, రవాణా శాఖ మంత్రి, ఖైరతాబాద్ ఆర్టీవో కమిషనర్, రాచకొండ, సైబరాబాద్ కమిషనర్, ఆర్ అండ్ టి ప్రిన్సిపల్ సెక్రెటరీలకు వినతి పత్రాలు ఇచ్చిన స్పందన లేదని ఆవేదన చెందారు. తమ సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే త్వరలో హైకోర్టును సంప్రదిస్తామని ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మాజీద్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ ,అష్రఫ్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి షేక్ సాజిద్, జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ మోయిన్, మెహబూబ్ హుస్సేన్, సెక్రటరీ అల్లాబకాస్, అజర్ గౌరీ తదితరులు పాల్గొన్నారు

# మూసాపేట్ సర్కిల్‌లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాల జోరు

▶▶ అవినీతి అధికారుల అండదండలతోనే అక్రమ నిర్మాణాలు ▶▶ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేట్ సర్కిల్ పరిధిలోని కెపిహెచ్ బి కాలనీ, బాలాజీ నగర్, మూసాపేట్, అల్లాపూర్, ఫతేనగర్ డివిజన్ లలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతున్న పట్టించుకునే అధికారి కనుచూపుమేరలో కూడా కనిపించడం లేదు. అక్రమ నిర్మాణదారులు తమ ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. అవినీతి అధికారుల కనుసన్నలోనే ఈ అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయనే విమర్శలు జోరుగానే వినిపిస్తున్నాయి. అవినీతి అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ ఆదాయం కోసం అవినీతి అధికారమే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని స్థానిక ప్రజలే బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తున్న అధికారులు తమకు అందాల్సిందే అందితే... ఆ పక్కకు కూడా చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. భవన నిర్మాణానికి నాలుగు పక్కల సెట్ బ్యాక్ వదలాల్సి ఉన్నా, ఏ నిర్మాణదారుడు సెట్ బ్యాక్ వదలడం లేదని, అనుమతులకు మించి బహుళ అంతస్తుల నిర్మాణాలు నిర్మిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు భవన నిర్మా ణాలను పరిశీలించాల్సి ఉండగా, మామూళ్లు దండుకుంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. అనుమతులు ఇచ్చే ముందు ఒకసారి పరిశీలించి తిరిగి నిర్మాణం జరుగుతున్నప్పుడు పరిశీలించకపోవడం, నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అక్రమ నిర్మాణాలను కూల్చివేయక పోవడం చూస్తుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏ మేరకు పని చేస్తున్నారో..? అనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు నష్టం వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాలపై స్థానికులు ఫిర్యాదు చేస్తే నామమాత్రంగా నోటీసులు జారీ చేసి, చేతికి అందినంత దండుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదును సైతం అధికారులు తమ అక్రమ ఆదాయానికి అవకాశంగా మలుచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నారు. కెపిహెచ్ బి కాలనీ డివిజన్ లో వసంత నగర్, గోపాల్ రావునగర్, భగత్ సింగ్ నగర్, 5,6,7,9 ఫేస్ లలో, ధర్మారెడ్డి కాలనీ, ఎస్ఎస్ కాలనీ, సిబిసిఐడి కాలనీ, 4,5 రోడ్, బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని 1,2,3,4,15 ఫేస్ లలో, హబీబ్ నగర్, అంజయ్య నగర్, బాలాజీ నగర్, వివేక్ నగర్ లో బహుళ అంతస్తుల నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా జోరుగా కొనసాగుతున్నాయి. అక్రమదారులను నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడం ఏమిటని ప్రశ్నిస్తే తాము అధికారుల అనుమతితోనే నిర్మిస్తున్నామని, అవసరమైతే ఫిర్యాదు చేసుకోండని దురుసుగా సమాధానమిస్తున్నారని తెలుస్తోంది. ఇంత యదేచ్ఛగా అక్రమనిర్మాణాలు కొనసాగడంపై అధికారుల పనితీరుకు ఈ అక్రమ నిర్మాణాలే నిదర్శనమని తెలుస్తోంది. కింది స్థాయి అధికారులు అక్రమ నిర్మాణదారుల వద్ద చేయి చాపడంతోనే ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ఇప్పటికైనా మూసాపేట్ సర్కిల్ అధికారులు మొద్దు నిద్రను వీడి అక్రమ నిర్మాణపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## హయత్ నగర్‌లో అక్రమ షెడ్ల నిర్మాణాలు

- పట్టించుకోని అధికారులు



హయత్ నగర్, మేజర్ న్యూస్‌: అక్రమ షెడ్ నిర్మాణాలకు హయత్ నగర్ డివిజన్ అడ్డాగా మారింది. పట్టించుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో అక్రమార్కుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. అక్రమ నిర్మాణాలు జరగకుండా చూసుకోవాల్సిన అధికారులు కాసులకు కక్కుర్తి పడి అక్రమ షెడ్లకు ఆజ్యం పోస్తున్నారు. హయత్ నగర్ డివిజన్ కేంద్రంలోని వీరభద్ర నగర్ కాలనీ రోడ్డు నెంబర్ 1లో భారీ అనుమతి లేని అక్రమ షెడ్‌ను నిర్మిస్తున్నా, అధికారులు మాత్రం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. భారీ అక్రమ షెడ్ల నిర్మాణాలపై అధికారులను వివరణ కోరగా, మున్సిపాలిటీ పరిధిలోని అక్రమంగా నిర్మాణాలు జరుగుతున్నాయా ఆ విషయం ఇంకా మా దృష్టికి రాలేదంటూ తెలియని స్థితిలో అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న నిర్మాణాదారులపై, అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు. ఈ అక్రమ షెడ్ నిర్మాణాలకు స్థానిక మున్సిపాలిటీ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకపోగా చకచకా నిర్మాణాలు చేపట్టి కమర్షియల్ షాపులకు, ఇతరులకు కిరాయికి ఇచ్చి లక్షలలో పోగు చేసుకుంటున్నా క్షేత్రస్థాయిలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తూతూ మంత్రంగా తనిఖీలు చేపట్టడంతో మున్సిపల్ ఆదాయానికి లక్షల్లో గండిపడుతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అనుమతిలేని షెడ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలుస్తుంది బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కేపిహెచ్బి డివిజన్ జేఎన్టీయూ చౌరస్తా నుండి మలేషియా టౌన్షిప్ చౌరస్తా వరకు, హలో హైదరాబాద్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో జరిగిన మహిళల 3%ఖ% రన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండిరమేష్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు చేనేత వస్త్రాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రోత్సాహం ఇస్తుందని అన్నారు. చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ వాడాలని పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్, గంధం రాజు, గంధం పృధ్వి, పిడికిటి గోపాల్ చౌదరి కామినేని వాసు, రమణ, బీరం ఇంద్రారెడ్డి, పొన్నం రజిత, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# 3కే సారీ వాక్ సక్సెస్

▶▶ పెద్ద ఎత్తున తరలివచ్చిన మహిళలు ▶▶ జేఎన్టీ నుండి ఫోరం మాల్ వరకు ఫోరం మాల్ నుండి జేఎన్టీయూ వరకు ▶▶ చేనేత కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయం ▶▶ వారం రోజులు కష్టపడి పని చేస్తేనే చీర తయారవుతుంది ▶▶ హలో హైదరాబాద్ చేనేత కళాకారులను ప్రోత్సహించడానికి త్రీ కే రన్ నిర్వహించడం అభినందనీయం ▶▶ బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి ▶▶ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు, పురుషులకు కృతజ్ఞతలు ▶▶ హలో హైదరాబాద్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ అధ్యక్షురాలు లక్ష్మి










కూకట్ పల్లి, మేజర్ న్యూస్: చేనేత కార్మికులను ప్రోత్సహించేందుకు హలో హైదరాబాద్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 3కే గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ కార్యక్రమానికి రాజకీయాలకతీతంగా పలు పార్టీల నేతలు, మహిళలు సమాజంలో సేవలందిస్తున్న మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న రుగ్మతలను రూపు మాపడానికి పనిచేసే విధంగా పార్టీలకతీతంగా వర్గాలకు అతీతంగా చేనేత కళాకారులను ప్రోత్సహించడానికి కంకణ బద్ధులై పని చేయాలన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం పురోభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తులో భారతదేశం ప్రపంచంలోనే అతి శక్తివంతమైన దేశం నిర్మించడానికి మోడీ కృషి చేస్తున్నారని ఆయనకు మహిళలుగా అందరం పూర్తి మద్దతు ఇవ్వాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆగస్టు ఏడవ తేదీన చేనేత దినోత్సవాన్ని ఈ కార్యక్రమంలో ప్రకటించి నిర్వహించడం అభినందనీయమన్నారు. చిరు ప్రాయంలోనే పిల్లలకు సనాతన ధర్మం దేశం గురించి వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. హలో హైదరాబాద్ స్పోర్ట్స్ అండ్ ఈవెంట్స్ అధ్యక్షురాలు లక్ష్మీ మాట్లాడుతూ తాము ప్రతి ఏడాది మహిళలను ప్రోత్సహించడానికి అంతర్జాతీయ మహిళ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి మహిళలకు సన్మానాలు సత్కారాలు చేస్తామన్నారు. చేనేత కార్మికులను ప్రోత్స హించాలన్న సదుద్దేశంతో తమ సంస్థ 3కే చేనేత వాక్ నిర్వహించామని ఈ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలి పారు. ఈ కార్య క్రమానికి గాలి అనిత వ్యాఖ్యాతగా వ్యవహరించారు. అంతకు మదు జరిగిన 3 కే రన్ ను పలువురు రాజకీయ నాయకులు హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ సతీమణి లావణ్య, మువ్మారెడ్డి విజయలక్ష్మి, అగ్రికల్చర్ కమిషనర్ భవాని రెడ్డి, డాక్టర్ భవాని రెడ్డి, ఉదయలక్ష్మి, మాధురి, మహిళా నాయకురాలు బీరం ఇందిరా రెడ్డి, టిఆర్ఎస్ మహిళా నాయకురాలు బాదర్ల భవాని, డాక్టర్ నందా రాంప్రసాద్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్, బిజెపి నాయకులు మాధవరం కాంతారావు, షేక్ షాజహాన్, ప్రీతం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంధం యేసు రాజు, సోషల్ మీడియా ఇంచార్జ్ పిడికిటి గోపాల్ చౌదరి, తమ్మినేని ప్రవీణ్, వాసు, రమణ, టిఆర్ఎస్ మహిళా నాయకురాలు భవాని, పొన్నం రజిత తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

హెల్పర్స్ కావలెను

ప్రొడక్షన్ డిపార్ట్‌మెంట్ మెషిన్ సెక్షన్‌లో పనిచేయుటకు హెల్పర్స్ కావలెను

ఆసక్తి గల అభ్యర్థులు
9494662279 / 7382070613
నంబర్లను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072